**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 31.01.2019.**

# పదవీవిరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ పొందిన **ఆర్.ఎస్.ఐ, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళు మరియు రికార్డ్ అసిస్టెంట్ వీడ్కోళ్ళ** అభినందన సభ ది.31.01.2019న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన ఈ అభినందన సభలో పదవీ విరమణ పొందిన **(1)** సిటీ ఆర్మ్డ్ రిజర్వ్‌లో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎం.ఎస్.ఆంజనేయులు (ఆర్ఎస్ఐ 1195), **(2)** పోలీస్ కంట్రోల్ రూమ్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ జి.ఆంటోని (హెచ్‌సి 843), **(3)** పోలీస్ కంట్రోల్ రూమ్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ బి.మదీన (హెచ్‌సి 1319) మరియు **(4)** పోలీస్ కమీషనర్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి డి.సామ్రాజ్యంలను పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు పూలమాలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించి వారికి పెంక్షన్ బెనిఫిట్స్ అందజేయడం జరిగింది.

కార్యక్రమంలో నగర క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, హెడ్ క్వార్టర్ ఏసిపి శ్రీ చంద్రశాఖర్, సీటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, ఏ.ఒ శ్రీ రాజాభాస్కర్ మరియు పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --